ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 87 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ బుధవారం 3 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 87 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA WED 3 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# కేంద్ర మంత్రులతో భేటీ





- ఢిల్లీకి చేరుకున్న ఏపీ మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత
- పార్లమెంటులో టీడీపీ ఎంపీలతో మంత్రుల భేటీ
- కేంద్ర మంత్రులు అమిత్ షా, శివరాజ్ సింగ్‌తో సమావేశాలు
- మోంథా తుపాను నష్టంపై కేంద్రానికి సమగ్ర నివేదిక అందజేత
- తుపాను సహాయ, పునరావాస కార్యక్రమాలకు కేంద్ర నిధులు కోరనున్న ఏపీ

పెన్ పవర్ డెస్క్:ఏపీ మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత ఢిల్లీలో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలో 'మోంథా' తుపాను సృష్టించిన నష్టంపై కేంద్రానికి నివేదిక సమర్పించి, సహాయం కోరడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. ఇందులో భాగంగా వారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో సమావేశం కానున్నారు. మంగళవారం పార్లమెంటుకు చేరుకున్న ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేశ్, హోంమంత్రి అనితలకు టీడీపీ ఎంపీలు సాదర స్వాగతం పలికారు. అనంతరం పార్లమెంటులోని టీడీపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో తమ పార్టీ ఎంపీలతో మంత్రులు సమావేశమై పలు అంశాలపై చర్చించారు.

ఈ భేటీల అనంతరం మంత్రులు లోకేశ్, అనిత కేంద్ర మంత్రులతో సమావేశం కానున్నారు. మోంథా తుపాను కారణంగా రాష్ట్రంలో జరిగిన నష్టంపై రూపొందించిన సమగ్ర నివేదికను వారికి అందజేయనున్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయ, పునరావాస కార్యక్రమాలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించాలని వారు కోరనున్నారు. రాష్ట్రానికి అవసరమైన నిధులపై కేంద్ర మంత్రులతో కూలంకషంగా చర్చించనున్నారు.

## బంగాళాఖాతంలో భూకంపం



- రిక్టర్ స్కేలుపై 4.2గా నమోదైన తీవ్రత
- ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని వెల్లడి
- గత నెలలో హిందూ మహాసముద్రంలోనూ భూప్రకంపనలు

పెన్ పవర్ డెస్క్:బంగాళాఖాతంలో ఉదయం భూమి స్వల్పంగా కంపించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.2గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ (ఎన్‌సీఎస్) వెల్లడించింది. ఉదయం సుమారు 7:26 గంటల సమయంలో, సముద్ర గర్భంలో 35 కిలోమీటర్ల లోతున ఈ భూకంపం సంభవించినట్లు అధికారులు గుర్తించారు. ఈ భూప్రకంపనల కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని ఎన్‌సీఎస్ తన ఎక్స్

వివరాలు 2లో..

## జగన్ ఐదేళ్ల పాలనలో విమానయాన ఖర్చులు... రూ.222 కోట్లు!



- గగన విహారానికి జగన్ సర్కార్ భారీ వ్యయం
- కోవిడ్ లాక్‌డౌన్‌లోనూ భారీగా కొనసాగిన వ్యయం
- హెలికాప్టర్ చార్జీల కోసమే రూ.87 కోట్ల చెల్లింపు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో విమాన ప్రయాణాల కోసం పెట్టిన ఖర్చు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 2019 నుంచి 2024 మధ్య కాలంలో ఏపీ ఏవియేషన్ కార్పొరేషన్

వివరాలు 2లో..

## ఇండిగోకు జీఎస్టీ షాక్.. రూ. 117 కోట్ల భారీ జరిమానా



- ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్‌కు భారీ జరిమానా
- రూ. 117.52 కోట్లు చెల్లించాలని జీఎస్టీ శాఖ ఆదేశం
- ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ నిబంధనల ఉల్లంఘన ఆరోపణలు
- ఈ ఆదేశాలను కోర్టులో సవాలు చేస్తామన్న కంపెనీ

వివరాలు 2లో..

## పార్టీ బలోపేతమే లక్ష్యం.. టీడీపీ ఎంపీపీలకు శిక్షణ పూర్తి



- మంగళగిరిలో టీడీపీ ఎంపీపీల రెండ్రోజుల శిక్షణ విజయవంతం
- సూపర్ సిక్స్, సోషల్ మీడియా వినియోగంపై నేతలకు అవగాహన
- సోమిరెడ్డి, కూన రవికుమార్ తదితర సీనియర్ నేతల శిక్షణ
- వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టడంపై ప్రత్యేక సెషన్

పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేసే ల క్ష్యంతో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిం చిన ఎంపీపీల శిక్షణా తరగతులు మంగళవారం విజయవం తంగా ముగిశాయి. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు ఆధ్వర్యం లో రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరిగింది. శిక్షణలో భాగంగా

వివరాలు 2లో..

## ఇమ్రాన్ ఖాన్ బతికే ఉన్నారు..! నెల రోజుల ఉత్కంఠకు తెర

- ఇమ్రాన్ ఖాన్ మృతి చెందారన్న వదంతులకు తెర
- రావల్పిండి జైల్లో సోదరి ఉజ్మా ఖాన్‌తో ఇమ్రాన్ భేటీకి అనుమతి
- 25 రోజులుగా కనిపించకపోవడంతో పెరిగిన అనుమానాలు
- ఆయన జనాదరణకు భయపడే ప్రభుత్వం ఒంటరిని చేసిందని పార్టీ ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం, ఉనికిపై నెలకొన్న తీవ్ర ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఇమ్రాన్‌తో రావల్పిండిలోని అదియాలా జైల్లో భేటీ అయ్యేందుకు ఆయన సోదరి డాక్టర్ ఉజ్మా ఖాన్‌తో అనుమతి లభించింది. దీంతో ఆయన జైల్లోనే మరణిం చారంటూ గత కొన్ని రోజులుగా సాగుతున్న ప్రచారానికి ఫుల్‌స్టాప్ పడింది. గత 25 రోజులుగా ఇమ్రాన్ ఖాన్

వివరాలు 2లో..

## మేమిద్దరం అన్నదమ్ముల్లాంటి వాళ్లం

- డీకే శివకుమార్ ఇంట్లో సీఎం సిద్ధరామయ్య అల్పాహార విందు భేటీ
- తామిద్దరం కలిసే ఉన్నామని స్పష్టం చేసిన ఇరువురు నేతలు
- సీఎం మార్పుపై అధిష్ఠానం, రాహుల్ గాంధీదే తుది నిర్ణయమని వెల్లడి
- అసెంబ్లీ సమావేశాలు, బీజేపీ వ్యూహాలపై చర్చించినట్లు ప్రకటన



పెన్ పవర్ డెస్క్:కర్ణాటక రాజకీయాల్లో ఆసక్తి రేపిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అల్పాహార విందు భేటీ ఇవాళ ఉదయం ముగిసింది. బెంగళూరులోని

వివరాలు 2లో..

## పవన్ కల్యాణ్ తలతిక్క మాటలు మానుకోవాలి



- కోనసీమ పచ్చదనాన్ని చూసే ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ వచ్చిందేమోనన్న పవన్
- పవన్ వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నాయని ఆగ్రహం
- వ్యాఖ్యలు వెనక్కి తీసుకోకపోతే తెలంగాణలో ఇబ్బందులు తప్పవని హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి తీవ్రంగా స్పందించారు. రెండు రాష్ట్రాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్న 'తలతిక్క మాటలు' వెంటనే మానుకోవాలని, లేకపోతే తెలంగాణలో భవిష్యత్తులో

వివరాలు 2లో..

## అమరావతిలో రెండో విడత ల్యాండ్ పూలింగ్.. భూసేకరణకు ఉత్తర్వులు జారీ

- ఏడు గ్రామాల్లో 16,666 ఎకరాల సమీకరణకు ఉత్తర్వులు జారీ
- అమరావతి, తుళ్లూరు మండలాల పరిధిలో భూముల సేకరణ
- ప్రక్రియ వేగవంతం చేయాలని సీఆర్‌డీఏకు ప్రభుత్వ ఆదేశం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. రెండో విడత భూ సమీకరణకు (ల్యాండ్ పూలింగ్) రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు ఏడు గ్రామాల్లో భూములను సమీకరించేందుకు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రక్రియను చేపట్టాలని సీఆర్‌డీఏ కమిషనర్‌ను ఆదేశిస్తూ

వివరాలు 2లో..

## నాడు విధ్వంసం.. నేడు ప్రగతి పథం



- గత ఐదేళ్లలో సాగునీటి రంగాన్ని జగన్ ప్రభుత్వం ధ్వంసం చేసిందని విమర్శ
- 2027 జులై నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడమే లక్ష్యమన్న మంత్రి
- ఏడాదిలో హంద్రీనీవా పనులు పూర్తి చేసి రాయలసీమకు నీరందిస్తామన్న నిమ్మల
- కృష్ణా జలాల వివాదానికి జగన్ అసమర్థతే ప్రధాన కారణమని మండిపాటు
- దెబ్బతిన్న ప్రాజెక్టుల మరమ్మతులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడి

వివరాలు 2లో..

## నెల్లూరు మేయర్ పై అవిశ్వాసం... 18న ఓటింగ్!

- నెల్లూరు మేయర్ పొట్లూరి స్రవంతిపై అవిశ్వాస తీర్మానం
- టీడీపీకి మద్దతుగా నిలిచిన 42 మంది కార్పొరేటర్లు
- వైసీపీ నుంచి టీడీపీలోకి మారిన 40 మందికి పైగా సభ్యులు



పెన్ పవర్ డెస్క్:నెల్లూరు నగర మేయర్ పొ ట్లూరి స్రవంతిపై అవిశ్వాస తీ ర్మానానికి ముహూర్తం ఖరారైం ది. డిసెంబర్ 18న అవిశ్వా సంపై ఓటింగ్ నిర్వహిం చనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేషన్‌లోని మెజారిటీ సభ్యులు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఏపీ పాలిటిక్స్‌లో ఫేడ్ లీడర్స్: ఫ్యూచర్ లేనట్టేనా ..!

గత ఎన్నికల తర్వాత.. పలువురు పార్టీలు మారారు. అయితే.. కొందరు మాత్రమే నామినేటెడ్ పదవులు దక్కించుకున్నారు. చాలా మంది మౌనంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో అసలు వారి ఫ్యూచర్ ఏంటి? భవిష్యత్తులో ఏమైనా పుంజుకుంటారా? అనేది ప్రశ్న. అయితే.. ఇప్పుడున్న పరిస్థితిలో ఆ అవకాశం వారికి దక్కడం లేదు. క్షేత్రస్థాయిలో వారు బయటకు రావడం లేదు. వచ్చినా.. గెలిచిన వారు వారిని పట్టించుకో వడం లేదు. దీంతో జంపింగుల ఫ్యూచర్ ప్రశ్నగా మారింది.వాస్తవానికి జంప్ అయిన నాయకుల్లో చాలా మంది బలమైన నేతలు ఉన్నారు. మోపిదేవి వెంకటరమణ, బాలినేని శ్రీనివాసరెడ్డి, జయమంగళ వెంకటరమణ, బల్లి కల్యాణ్ చక్రవర్తి సహా అనేక మంది నేతలకు గతంలో ప్రజల్లో మంచి ఇమేజ్ ఉంది. అయితే.. పార్టీ మారిన తర్వాత.. వారి హవా పెద్దగా కనిపించడం లేదు. ఒకప్పుడు అధికారంతో సంబంధం లేకపోయినా.. ప్రజల మధ్యకు వచ్చిన వారు ఇటీవల కాలంలో ప్రజల మధ్యకు కూడా రాలేక పోతున్నారు.కారణాలు ఏవైనా ప్రజలను కూడా కలుసుకోలేక పోతున్నారన్నది వాస్తవం. కానీ, వారు మాత్రం తాము ఎప్పుడు ప్రజల మధ్యకు వచ్చినా.. తమ హవా పెరుగుతుందని అంటున్నారు. "ఇప్పుడు రాకపోయినా.. త్వరలోనే ప్రజల మధ్యకు వస్తారు. ప్రజలంతా మా నాయకుడి వెంటే ఉన్నారు." అని బాలినేనికి చెందిన ప్రధాన అనుచరుడు ఒకరు.. ఇటీవల వ్యాఖ్యానించారు. ఇది నిజమే కావొచ్చు. కానీ, ఆ రేంజ్‌లో ప్రజల మనోభావాలు ఉన్నాయా? అనేది ప్రశ్న.ప్రజల మధ్య నిత్యం ఉంటున్న నాయకులను పరిశీలిస్తే.. పాత తరం నేతలు ఎవరూ కనిపించడం లేదు. పైగా.. ఎవరికి వారు.. మౌనంగా ఉంటున్నారు. ఎక్కడా అలికిడి కూడా కనిపించడం లేదు. దీంతో ఫేడ్ అయిపోయారా? అనేది కూడా అనుమానంగానే ఉంది. కానీ.. ప్రజల నాడిని పట్టుకోవడం ఎవరి తరమూ కాదు. ఎప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో .. ఎన్నికల సమయంలో ఎలాంటి ఆలోచన చేస్తారన్నది చూడాలి. ఇప్పటికైతే.. జంపింగుల విషయంలో ప్రజల మధ్యేకాదు.. పార్టీల్లోనూ పెద్దగా చర్చ లేదన్నది వాస్తవం.

# నాడు విధ్వంసం.. నేడు ప్రగతి పథం

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర సాగునీటి రంగం పూర్తిగా ధ్వంసమైందని, సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దానిని తిరిగి ప్రగతి పథంలోకి తెస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**గత ప్రభుత్వంలో ప్రాజెక్టులన్నీ ధ్వంసం**

జగన్ పాలనలో ప్రాజెక్టులన్నీ నిర్వీర్యమై రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. 2014-19 మధ్య చేపట్టిన పనులను జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రివర్స్ టెండరింగ్ పేరుతో రద్దు చేశారని నిమ్మల దుయ్యబట్టారు. ఇసుక మాఫియా కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 42 మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పులిచింతల, గుండ్లకమ్మ వంటి ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఫలితంగా ప్రతి నియోజకవర్గంలో వేల ఎకరాల్లో సాగు దిగుబడి తగ్గి రైతులు వలసబాట పట్టారని అన్నారు.

**గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి**

గోదావరి పుష్కరాలు జరిగే 2027 జులై నాటికి పోలవరం పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. నిర్వాసితులకు ఏడాదిలోనే రూ.1,900 కోట్లు అందించామని, 2026 నాటికి పునరావాస కాలనీలు పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా రూ.3,870 కోట్లతో ఏడాదిలో హంద్రీనీవా పనులను పూర్తి చేసి రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని భరోసా ఇచ్చారు. వెలిగొండ ప్రాజెక్టును కూడా 2026 జూన్ నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. దెబ్బతిన్న శ్రీశైలం, ధవళేశ్వరం ప్రాజెక్టుల మరమ్మతులకు ఇప్పటికే నిధులు విడుదల చేశామని వివరించారు.

**కృష్ణా జలాలపై చర్చకు కారణమే జగన్**

కృష్ణా జలాల పంపిణీపై ప్రస్తుతం చర్చ జరగడానికి జగన్ అసమర్థ పాలనే కారణమని నిమ్మల ఆరోపించారు. 2020 అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ కొత్త ప్రతిపాదనలు తెచ్చినప్పుడు జగన్ మౌనంగా ఉండి రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీశారని విమర్శించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రాష్ట్ర హక్కుల కోసం బలమైన వాదన వినిపిస్తోందని తెలిపారు. చంద్రబాబుపై ఉన్నవన్నీ ఆధారాలు లేని కేసులని, అందుకే కోర్టులు వాటిని కొట్టివేస్తున్నాయని అన్నారు.

# ఇండిగోకు జీఎస్టీ షాక్.. రూ. 117 కోట్ల భారీ జరిమానా

ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్‌కు జీఎస్టీ విభాగం నుంచి భారీ షాక్ తగిలింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ నిబంధనలకు సంబంధించి కొచ్చి సెంట్రల్ జీఎస్టీ కమిషనరేట్ రూ. 117.52 కోట్ల జరిమానా విధించింది. ఈ మేరకు మంగళవారం కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు సమాచారం అందించింది. 2018-19, 2021-22 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి కంపెనీ క్లెయిమ్ చేసిన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను జీఎస్టీ అధికారులు తిరస్కరించారు. ఈ నేపథ్యంలోనే రూ. 1,17,52,86,402 జరిమానాతో పాటు డిమాండ్ ఆర్డర్ జారీ చేసినట్లు ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ తన ఫైలింగ్‌లో పేర్కొంది.అయితే, అధికారుల ఆదేశాలు లోపభూయిష్టంగా ఉన్నాయని, దీనిపై న్యాయపరంగా తమకు గెలిచే అవకాశాలు బలంగా ఉన్నాయని కంపెనీ విశ్వాసం వ్యక్తం చేసింది. పన్ను నిపుణుల సలహాతో ఈ ఆదేశాలను ఉన్నత అధికారిక ఫోరంలో సవాలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఈ జరిమానా ప్రభావం కంపెనీ ఆర్థిక వ్యవహారాలు, కార్యకలాపాలపై పెద్దగా ఉండబోదని కూడా వివరించింది. ఈ వార్తల నేపథ్యంలో ఇంట్రా-డే ట్రేడింగ్‌లో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేరు ధర రూ.95 (1.64%) మేర తగ్గింది.మరోవైపు ఇవాళ ఉదయం కువైట్ నుంచి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో దాన్ని ముంబైకి మళ్లించిన విషయం తెలిసిందే.

# ఇమ్రాన్ ఖాన్ బతికే ఉన్నారు..! నెల రోజుల ఉత్కంఠకు తెర

- మొదటి పేజి తరువాయి

బయటి ప్రపంచానికి కనిపించకపోవడంతో ఆయన ఆరోగ్యంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఆయన జైల్లోనే మరణించి ఉండొచ్చని, ఈ వార్త బయటకు వస్తే తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతాయనే భయంతో ప్రభుత్వం ఈ విషయాన్ని దాచిపెడుతోందని సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. ముఖ్యంగా ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన సోషల్ మీడియా ఖాతాల నుంచి ఈ వదంతులు మొదలయ్యాయి.ఇమ్రాన్ ఖాన్ జనాదరణకు పాక్ ప్రభుత్వం భయపడుతోందని, అందుకే ఆయన్ను ఏకాకిని చేసి, దేశం విడిచి వెళ్లేలా ఒత్తిడి తెస్తోందని ఆయన పార్టీకి చెందిన సెనేటర్ ఖుర్రం జీషాన్ ఆరోపించారు. అందుకే ఆయన ఫొటోలు గానీ, వీడియోలు గానీ విడుదల చేయడం లేదని అన్నారు. ఇంతకుముందు ఇమ్రాన్‌ను కలిసేందుకు వెళ్లిన ఆయన సోదరీమణులపై దాడి జరగడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి.ఈ నేపథ్యంలో ఇమ్రాన్ ఖాన్‌కు న్యాయం చేయాలని కోరుతూ ఆయన పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ (పీటీఐ) కార్యకర్తలు ఇస్లామాబాద్ హైకోర్టు వద్ద నిరసనలు చేపట్టారు. ప్రభుత్వం పెద్ద సభలపై నిషేధం విధించినప్పటికీ వారు వెనక్కి తగ్గలేదు. ఈ క్రమంలో పెరిగిన ఒత్తిడితో ప్రభుత్వం దిగివచ్చి, ఆయన సోదరిని కలిసేందుకు అనుమతి ఇచ్చింది.72 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్.. 2022లో అవిశ్వాస తీర్మానంలో అధికారం కోల్పోయిన తర్వాత నమోదైన అవినీతి కేసుల కింద 2023 ఆగస్టు నుంచి జైల్లో ఉన్నారు. ఈ కేసులన్నీ రాజకీయ ప్రేరేపితమైనవని ఆయన కొట్టిపారేస్తున్నారు.

# జగన్ ఐదేళ్ల పాలనలో విమానయాన ఖర్చులు... రూ.222 కోట్లు!

- మొదటి పేజి తరువాయి

లిమిటెడ్ (ఏపీఏసీఎల్) ద్వారా ఏకంగా రూ.222.85 కోట్లు వెచ్చించినట్లు తాజాగా వెల్లడైన రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. కొవిడ్ లాక్‌డౌన్ సమయంలోనూ ఈ వ్యయం తగ్గకపోవడం గమనార్హం.

**ఏడాది వారీగా ఖర్చులు:**

2019-20: రూ.31.43 కోట్లు
2020-21: రూ.44 కోట్లు
2021-22: రూ.49.45 కోట్లు
2022-23: రూ.47.18 కోట్లు
2023-24: రూ.50.81 కోట్లు

మొత్తం ఐదేళ్ల ఖర్చును పరిశీలిస్తే... విమానాల చార్జీలకు రూ.112.50 కోట్లు, హెలికాప్టర్ చార్జీలకు రూ.87.02 కోట్లు, ఇతర నిర్వహణ ఖర్చుల కింద రూ.23.31 కోట్లు చెల్లించారు. హెలికాప్టర్ చార్జీల మొత్తాన్ని జీఎంఆర్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెల్లించినట్లు రికార్డుల్లో ఉంది.

ఈ గణాంకాలు బయటకు రావడంతో అధికార తెలుగుదేశం పార్టీ, గత ప్రభుత్వ తీరును ఎండగడుతోంది. మంత్రి నారా లోకేశ్ పర్యటన ఖర్చులతో పోలుస్తూ టీడీపీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. "18 నెలలు మంత్రిగా ఉన్నప్పుడు లోకేశ్ తన హెలికాప్టర్/ప్రత్యేక విమాన ప్రయాణాలకు ప్రభుత్వ ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. కానీ, 60 నెలలు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ రూ.222 కోట్లు ఖర్చు చేశారు" అని టీడీపీ ఆరోపించింది.మరోవైపు, సమాచార హక్కు చట్టం కింద అడిగిన ప్రశ్నకు వచ్చిన సమాధానంలో... మంత్రి నారా లోకేశ్ తన హైదరాబాద్ ప్రయాణాలకు సంబంధించిన 77 విమాన టికెట్ల ఖర్చును పూర్తిగా సొంతంగానే భరించారని, ప్రభుత్వ ఖజానాపై ఎలాంటి భారం పడలేదని స్పష్టమైంది.

# పవన్ కల్యాణ్ తలతిక్క మాటలు మానుకోవాలి

- మొదటి పేజి తరువాయి

ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన గట్టిగా హెచ్చరించారు.గత వారం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించిన పవన్ కల్యాణ్, సముద్రపు నీటి వల్ల దెబ్బతిన్న కొబ్బరి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా, "ఇక్కడి పచ్చని కొబ్బరి చెట్లను చూసే ప్రత్యేక రాష్ట్ర (తెలంగాణ) డిమాండ్ వచ్చిందేమో" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలే తాజా వివాదానికి కారణమయ్యాయి. పవన్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీహరి మండిపడ్డారు. "తెలంగాణ వనరులు వాడుకుని ఈ స్థాయికి ఎదిగావు. రాజకీయ మైలేజ్ కోసం రెండు రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టడం సరికాదు. అన్నదమ్ముల్లా విడిపోయిన మనం కలిసుండాలి" అని శ్రీహరి హితవు పలికారు. పనితనంతో ప్రజల మెప్పు పొందాలని, అనవసర వ్యాఖ్యలతో కాదని సూచించారు. తన వ్యాఖ్యలను పవన్ వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేశారు.

# మేమిద్దరం అన్నదమ్ముల్లాంటి వాళ్లం

- మొదటి పేజి తరువాయి

సదాశివనగర్‌లో ఉన్న శివకుమార్ నివాసంలో సుమారు గంటన్నర పాటు జరిగిన ఈ సమావేశం అనంతరం ఇరువురు నేతలు తాము ఐక్యంగా ఉన్నామని, కలిసికట్టుగా పనిచేస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి మార్పు అంశంపై కాంగ్రెస్ అధిష్ఠానం, రాహుల్ గాంధీ తీసుకునే ఏ నిర్ణయానికైనా కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సీఎం సిద్ధరామయ్య.. "తాను, శివకుమార్ అన్నదమ్ముల్లాంటి వాళ్లం. పార్టీ కోసం ఎప్పుడూ కలిసే పనిచేస్తాం. శివకుమార్ ఎప్పుడు సీఎం అవుతారని కొందరు అడుగుతున్నారు. అధిష్ఠానం ఎప్పుడు నిర్ణయిస్తే అప్పుడే అవుతారు" అని బదులిచ్చారు. ఈ నెల 8 నుంచి జరిగే శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు తెలిపారు. బీజేపీ అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సిద్ధమవుతోందని, ఆ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటామని వివరించారు. సిద్ధరామయ్య కోసం ప్రత్యేకంగా నాటు కోడి వంటకాలు ఈ అల్పాహార విందు భేటీలో ఆహారం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సిద్ధరామయ్య కోసం ప్రత్యేకంగా ఇడ్లీ, ఆయన ఇష్టపడే 'నాటు కోడి పులుసు' సిద్ధం చేశారు. తాను మాంసాహారినని, శివకుమార్ శాకాహారి అని సిద్ధరామయ్య సరదాగా వ్యాఖ్యానించారు. "అసలైన నాటు కోడి ఇక్కడ దొరకదని, ఊరి నుంచి మంచి కోడిని తెప్పించమని శివకుమార్‌ను అడిగాను" అని ఆయన చెప్పడం నవ్వులు పూయించింది. శాకాహారి అయిన శివకుమార్ ఇడ్లీ, సాంబార్‌తో సరిపెట్టుకున్నారు.ఈ సమావేశంలో శివకుమార్ సోదరుడు, మాజీ ఎంపీ డీకే సురేశ్, ఎమ్మెల్యే హెచ్.డి. రంగనాథ్ కూడా పాల్గొన్నారు. సిద్ధరామయ్యకు డీకే సోదరులు ఘనస్వాగతం పలికారు. సురేశ్, రంగనాథ్ ముఖ్యమంత్రి పాదాలకు నమస్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ భేటీ ద్వారా తాము ఐక్యంగా ఉన్నామనే బలమైన సందేశాన్ని పార్టీ శ్రేణులకు పంపినట్లయింది.

# పార్టీ బలోపేతమే లక్ష్యం.. టీడీపీ ఎంపీపీలకు శిక్షణ పూర్తి

- మొదటి పేజి తరువాయి

రెండో రోజు పలు కీలక అంశాలపై పార్టీ సీనియర్ నేతలు ఎంపీపీలకు దిశానిర్దేశం చేశారు. టీడీపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'సూపర్ సిక్స్' పథకాల అమలు, కార్యకర్తలకు పార్టీ అందిస్తున్న బీమా, సాధికారత, సోషల్ మీడియా, టెక్నాలజీ, 'మై టీడీపీ' యాప్ వినియోగం వంటి అంశాలపై ఎమ్మెల్యేలు కూన రవికుమార్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాధవి రెడ్డి, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ తదితరులు అవగాహన కల్పించారు.

ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెషన్‌లో వైసీపీ చేసే తప్పుడు ప్రచారాలను ఎలా తిప్పికొట్టాలనే అంశంపై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జోత్స్న మండల స్థాయి నాయకులకు వివరించారు. ఈ శిక్షణా తరగతుల్లో మంత్రులు, మాజీ మంత్రులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, పలువురు సీనియర్ నేతలు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ.. క్యాడర్ నుంచి నాయకులుగా ఎదిగేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, వారి విశ్వసనీయతను పొందాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులు మరింత ఉత్సాహంతో పనిచేసి, పార్టీ సుదీర్ఘకాలం అధికారంలో ఉండేలా చూడటమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

# బంగాళాఖాతంలో భూకంపం

- మొదటి పేజి తరువాయి

ఖాతా ద్వారా తెలిపింది. దీంతో తీరప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

ఇదిలా ఉండగా, గత నవంబర్ 21న హిందూ మహాసముద్రం ప్రాంతంలో కూడా ఇదే తరహాలో భూకంపం సంభవించింది. ఆ సమయంలో భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.3గా, 10 కిలోమీటర్ల లోతున నమోదైందని ఎన్‌సీఎస్ తన నివేదికలో పేర్కొంది.

# అమరావతిలో రెండో విడత ల్యాండ్ పూలింగ్..

## భూసేకరణకు ఉత్తర్వులు జారీ

- మొదటి పేజి తరువాయి

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులను విడుదల చేశారు.రెండో విడతలో భాగంగా రాజధాని పరిధిలోని అమరావతి, తుళ్లూరు మండలాల్లో మొత్తం 16,666.57 ఎకరాల భూమిని సమీకరించనున్నారు. ఇందులో 16,562.52 ఎకరాలు పట్టా భూములు కాగా, 104.01 ఎకరాలు అసైన్డ్ భూములుగా ఉన్నాయి. ఈ సమీకరణ పూర్తయ్యాక, అదనంగా 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా అందుబాటులోకి వస్తుంది. దీంతో రాజధాని అభివృద్ధి పనుల కోసం మొత్తం 20,494 ఎకరాలు సిద్ధం కానున్నాయి.

**సమీకరించనున్న భూముల వివరాలు:**

అమరావతి మండలం (7,465 ఎకరాలు): వైకుంఠపురం, పెద్దమద్దూరు, ఎండ్రాయి, కర్లపూడి లేమల్లె గ్రామాల్లో భూములను సమీకరించనున్నారు.

తుళ్లూరు మండలం (9,097 ఎకరాలు): వడ్లమాను, హరిశ్చంద్రాపురం, పెద్దపరిమి గ్రామాల్లో భూ సమీకరణ చేపట్టనున్నారు.భూ సమీకరణ ప్రక్రియను వేగవంతం చేసి, తదుపరి చర్యలు తీసుకోవాలని సీఆర్‌డీఏ కమిషనర్‌కు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఇప్పటికే మొదటి విడతలో భూములను సమీకరించగా, ఇప్పుడు రెండో విడత కూడా పూర్తయితే అమరావతిలో మౌలిక వసతుల నిర్మాణానికి అవసరమైన భూమి పెద్ద ఎత్తున అందుబాటులోకి వస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# నెల్లూరు మేయర్ పై అవిశ్వాసం... 18న ఓటింగ్!

- మొదటి పేజి తరువాయి

తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. నెల్లూరు కార్పొరేషన్‌లో మొత్తం 54 డివిజన్లు ఉన్నాయి. అయితే, ఇటీవల రాజకీయ సమీకరణాలు మారడంతో వీరిలో 40 మందికి పైగా కార్పొరేటర్లు టీడీపీలో చేరారు. ప్రస్తుతం టీడీపీకి 42 మంది కార్పొరేటర్ల మద్దతు ఉంది. ఈ సంఖ్యా బలంతో, కొత్త మేయర్‌ను ఎన్నుకోవాలనే ఉద్దేశంతో కార్పొరేటర్లు ఇటీవల కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం నోటీసులు అందజేశారు.ఈ నోటీసులను పరిశీలించిన కలెక్టర్, అవిశ్వాసం ప్రవేశపెట్టేందుకు తేదీని ఖరారు చేశారు. డిసెంబర్ 18న జరిగే ప్రత్యేక సమావేశంలో ఓటింగ్ నిర్వహించనున్నారు. ఈ ఓటింగ్‌తో ప్రస్తుత మేయర్ స్రవంతి భవితవ్యం తేలిపోనుంది. అనంతరం కొత్త మేయర్ ఎన్నికకు మార్గం సుగమం కానుంది.

# పాలకొల్లు టీడ్కో గృహ సముదాయాల్లో మహిళ దారుణ హత్య

**స్థలాన్ని పరిశీలించిన పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి**



**పెన్ పవర్, డిశంబరు 2:** పాలకొల్లు రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని టీడ్కో గృహ సముదాయాల్లో జరిగిన మహిళ హత్య కేసు దర్యాప్తు వేగం పెరిగింది. మృతురాలు తాడి రాధ (36) హత్య సంఘటన స్థలాన్ని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్ గారు మంగళవారం మధ్యాహ్నం స్వయంగా సందర్శించారు. కేసు పురోగతిపై?? అధికారులతో సమావేశమై కీలక సూచనలు చేశారు.

సంఘటనా స్థలాన్ని నిశితంగా పరిశీలించిన ఎస్పీ

ఎస్పీ గారు నేరం జరిగిన జ -65 అపార్ట్‌మెంట్, చుట్టుపక్కల ప్రదేశాలు, భవనం అంతస్తులను పూర్తిగా పరిశీలించారు.

ఈ సందర్భంగా దర్యాప్తు అధికారులకు ఆయన సంఘటనా స్థలంలో సేకరించిన వేలిముద్రలు, మృతురాలి గాయాలపై ఫోరెన్సిక్ నివేదిక, అపార్ట్‌మెంట్‌లోని సీసీటీవీ ఫుటేజ్ వంటి కీలక ఆధారాలను అత్యంత జాగ్రత్తగా విశ్లేషించాలని ఆదేశాలు జారీ చేశారు.

భర్తే నిందితుడు –ప్రత్యక్ష సాక్ష్యాల ద్వారా నిర్ధారణ

ప్రాథమిక విచారణలో మృతురాలి రెండవ భర్త తాడి సుధాకర్‌నే ప్రధాన నిందితుడిగా గుర్తించారు. ఏడేళ్లుగా వీరి వివాహజీవితం కొనసాగుతుండగా, సుధాకర్‌కు మద్యపానం వ్యసనం ఉండటం వల్ల తరచూ గృహ హింస జరుగుతుందని మృతురాలి సోదరుడు జమ్మెు సాయి పోలీసులకు వెల్లడించారు.

డిసెంబర్ 2 తెల్లవారుజామున 4.30 గంటలకు ఘర్షణ తీవ్రమై, సుధాకర్ రాధను అపార్ట్‌మెంట్ 4వ అంతస్తు నుండి ఉద్దేశపూర్వకంగా తోసివేసినట్లు ఎస్పీ చెప్పారు. ఈ దారుణ ఘటనకు మృతురాలి మొదటి వివాహం ద్వారా కలిగిన కుమార్తెలు భవ్య, వర్షిత ప్రత్యక్ష సాక్షులుగా నిలిచారు. సంఘటన అనంతరం సుధాకర్ పరారైనట్లు విచారణలో బయటపడింది.

నిందితుడి అరెస్టుకు ప్రత్యేక బృందాలు

నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక గాలింపు బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అతని ఆచూకీ కోసం పోలీసులు ముమ్మర గాలింపు చేపట్టగా, త్వరలోనే అరెస్ట్ చేసి న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.

## వాడపల్లి వెంకన్న ఆలయంలో భక్తుల గణనీయం - ఆలయ అభివృద్ధికి భక్తులు విరాళం



**ఆత్రేయపురం పెన్ పవర్ డిశంబర్ 2:**కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రంలోని ప్రసిద్ధ శ్రీ స్వయంభు వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం భక్తుల హాజరు ఘనంగా నమోదైంది. స్వామివారి ఆలయంలో విశిష్ట పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకుల ద్వారా అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.స్వామివారి వసంత మండపంలో జరిగిన అష్టోత్తరం నిత్య కళ్యాణం పూజలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు పొందారు. భక్తులు ఆలయ అభివృద్ధికి విరాళాలు అందిస్తూ, దేవస్థాన పరిపాలనలో తమ భాగస్వామ్యం తెలుపుకున్నారు.నిడదవోలు మండలం పురుషోత్తపల్లి గ్రామానికి చెందిన సిరాపురపు కాశీ విశ్వనాధ్ చి. శేషగిరి శ్రావణ్ కుమార్ మరియు వారి కుటుంబ సభ్యులు 1,61,123/- రూపాయల విరాళాన్ని అందజేశారు. ఆలయ అర్చకులు వారిని వేదమంత్రోచాలతో ఆశీర్వదించగా, ఆలయ అధికారి స్వామివారి చిత్రపటాన్ని ప్రత్యేకంగా బహుకరించారు.ఈ కార్యక్రమంలో స్వామివారి ఆలయ సన్నిధికి వచ్చిన భక్తులు పూజా ప్రక్రియ, తీర్థప్రసాదం, విరాళాల పంపిణీ సక్రమంగా జరిగినందుకు సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం



**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్2:**లక్ష్మీనారాయణ నగర్‌లోని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల్లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని నిర్వహించినట్లు కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలిపారు. 1984లో జరిగిన భోపాల్ గ్యాస్ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన వేలాది మంది బాధితుల స్మరణార్థంగా దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో డాక్టర్ నాయుడు మొక్కలు నాటారు.తరువాత మాట్లాడిన ఆయన కాలుష్యాన్ని తగ్గించే బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని, దేశంలో లక్షల టన్నుల ప్లాస్టిక్ వినియోగం పెరుగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. భూమిలో కరగడానికి వందల ఏళ్ల సమయం పట్టే ప్లాస్టిక్‌ను తగ్గించడం సమయానుకూలమని అన్నారు. విద్యార్థులు అందరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులు, జనపనార సంచులు ఉపయోగించాలని సూచించారు. పర్యావరణ కాలుష్య ప్రభావాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున ప్రకృతిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డాక్టర్ నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, డి. అశ్విని, మేనేజ్మెంట్ స్టడీస్ డీన్ ఎస్. కృష్ణబాబు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## గురుస్వామి కుమారస్వామి సేవలు మరువలేనివి-సింహాద్రి జనార్ధనరావు

**తాళ్ళపూడి, పెన్ పవర్, డిసెంబర్ 2:**

తాళ్ళపూడి గ్రామానికి చెందిన గురుస్వామి యల్లా కుమారస్వామి 73వ జయంతి వేడుకలు అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ గౌరవ అధ్యక్షులు సింహాద్రి జనార్ధనరావు గురుస్వామి యల్లా కుమారస్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింహాద్రి జనార్ధనరావు మాట్లాడుతూ అయ్యప్పస్వామి, షిరిడి సాయిబాబా ఆలయాల అభివృద్ధికి కుమారస్వామి సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దంశెట్టి బాలాజీ, ఆలయాల అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



## హమాలీ కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే విడుదల చేయాలి -సీఐటీయూ



**చింతూరు, పెన్ పవర్ డిసెంబర్ 2:**జిల్లాలో పనిచేస్తున్న జిసిసి హమాలీ కార్మికుల వేతనాలు రెండు నెలలుగా పెండింగ్‌లో ఉండటంపై సీఐటీయూ ఆధ్వర్యంలో చింతూరు జిసిసి కార్యాలయం ముందు సోమవారం ఆందోళన జరిగింది. కార్మికుల కుటుంబాలు అతి కష్టాల్లో ఉన్నాయని, వెంటనే బకాయిలను విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్, గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ జిసిసి పరిధిలో ఉన్నప్పుడు హమాలీ కార్మికులకు వారానికి ఒకసారి వేతనం అందేది. కానీ సివిల్ సప్లైకి మారిన తరువాత రెండు నెలలుగా వేతనాలు అందక కార్మికులు కష్టాల్లో ఉన్నారు అని తెలిపారు. అధికారులు గత సోమవారం నాటికే చెల్లింపులు చేస్తామని చెప్పి నిలబెట్టుకోలేదని విమర్శించారు. చింతూరు పాయింట్‌లో పనిచేస్తున్న కార్మికులకు సుమారు 5 లక్షల రూపాయల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. వెంటనే వేతనాలు విడుదల చేయాలని, లేకపోతే పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఆందోళనలో హమాలీ కార్మికులు అయ్యప్ప స్వామి, రాఘవయ్య, బిస్మారావు, మంగరాజు, రాజయ్య, చంద్రయ్య, చిట్టిబాబు, భద్రయ్య, రామారావు, రాముడు, రాంబాబు, సుబ్బారావు, నాగు, ముత్తయ్య, సీతారామయ్య, నాగార్జున, రమేశు, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు

**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 02:**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని డిసెంబర్ 03న ఘనంగా నిర్వహించనున్నట్లు విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఏవై. శ్రీనివాస్ తెలిపారు.కాకినాడ జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూ) అల్యూమినియం ఆడిటోరియంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ వేడుకలు జరగనున్నాయి.జిల్లాలో ఉన్న విభిన్న ప్రతిభావంతులు తో పాటు, వారికోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కార్యక్రమానికి హాజరై వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కాకినాడ నగరంలో సేవల మెరుగుదలకు కఠిన ఆదేశాలు

**ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**

**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 2:**కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రజా సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది కఠినంగా పనిచేయాలని ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడిన ఇంచార్జ్ కమిషనర్ నగరంలో ఉన్న అనధికారిక నీటి కనెక్షన్లను డిసెంబర్ 10వ తేదీ లోపు తప్పనిసరిగా రెగ్యులరైజ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. గడువు తీరిన తర్వాత కూడా రెగ్యులరైజేషన్ చేయని అనధికారిక కనెక్షన్లకు నీటి సరఫరా నిలిపి వేయాలని సూచించారు. ఈ చర్యల్లో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోనని హెచ్చరించారు.ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్ ట్యాక్స్ వసూళ్లను వేగవంతం చేయడానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆయన సూచించారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించి పన్నులు వసూలు చేయాలని, పట్టణంలో ఉన్న ఖాళీ భూములను గుర్తించి సంబంధిత పన్నులను తప్పనిసరిగా వసూలు చేయాలని అధికారులకు ఆదేశించారు.ప్రజల నుండి వచ్చే పిజిఆర్ఎస్ ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని, సమస్యల పరిష్కారంలో తనిఖీ చేసి నివేదికలను ఉన్నతాధి కారులకు పంపాలని కమిషనర్ ఆదేశించారు. ప్రతి వార్డులో స్వచ్ఛత, పచ్చదనం కార్యక్రమాలను చురుకుగా అమలు చేయాలని సూచిస్తూ, పరిశుభ్రతపై నిర్లక్ష్యం చూపిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పురమిత్ర యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని, ప్రజలిచ్చే ప్రతి ఫిర్యాదును సమయానికి పరిష్కరించేలా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు.సేవల నాణ్యత పెంపు, పన్నుల వసూళ్ల బలోపేతం, ప్రజా సౌకర్యాల మెరుగుదలే తమ ప్రధాన లక్ష్యమని ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పలువురు విభాగాధిపతులు, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## 10 సంవత్సరాల బాలిక అదృశ్యం పై కేసు నమోదు

**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 2:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన మాటలు రాని 10 సంవత్సరాల బాలిక డిసెంబర్ ఒకటవ తేదీ సాయంత్రం నుండి కనిపించడం లేదు. బంధువులు తెలిసినవాళ్లు స్నేహితుల వద్ద కూడా వెతుకుతున్నా జాడ కాన రాలేదు దీంతో బాలిక తల్లిదండ్రులు సీతానగరం పోలీసులను ఆశ్రయించారు. బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీతానగరం ఎస్సై డి. రామ్ కుమార్ కేసు నమోదు చేశారు. దీనిపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. బాలిక ఆచూకీ తెలిసినవారు 9440904832, 9440 904829, నెంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

## అరటి రైతులు వ్యాపారులతో సమావేశం...



**అంబాజీపేట: పెన్ పవర్, డిశంబరు 2:** అంబాజీపేట మార్కెట్ యార్డుకు అరటికాయలను తీసుకువచ్చే రైతులు వ్యాపారులు తమ వ్యాపార లావాదేవీలను యార్డు లోపల నిర్దేశించిన ప్రాంతంలోనే నిర్వహించుకోవాలని కమిటీ చైర్మన్ చిట్టూరి శ్రీనివాసు కోరారు. స్థానిక కమిటీ చైర్మన్ ఛాంబర్ మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అమలాపురం అంబాజీపేట ప్రధాన రహదారిపై అరటి గెలల వ్యాపారలావాదేవీలు నిర్వహించటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఉదయమే కళాశాలలు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. అరటి రైతులు వ్యాపారులు ఈ విషయంలో సహకరించాలని కోరారు. నిర్ణయించిన ప్రాంతంలోనే అరటి గెలల లావాదేవీలు జరుపుకోవాలని ఈ సందర్భంగా చైర్మన్ కోరారు.. వైస్ చైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఐ రమేష్, పాలకవర్గ సభ్యులు అరటి రైతులు వ్యాపారులు ఇందులో పాల్గొన్నారు

## ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి బాస్కెట్బాల్ పోటీలకు అంబాజీపేట విద్యార్థిని



**అంబాజీపేట: పెన్ పవర్, డిసెంబరు 2:**అంబాజీపేట ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి మీసాల మౌనిక (పదవ తరగతి )స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జీ ఎఫ్) బాస్కెట్బాల్ అండర్ 19 జట్టుకు ఎంపికైంది.

విజయవాడలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన బాస్కెట్బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయింది. జనవరిలో రాజస్థాన్ బర్మర్ పట్టణంలో జరిగే బాస్కెట్బాల్ పోటీలలో పాల్గొంటుందని పీడీ కుంపట్ల ఆదిలక్ష్మి, పిఈటీ ఆకుల ఉమా మహేశ్వరరావు, తెలిపారు. ఎంపికైన వారిని మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడలి సాయిరాం, ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు బిఎస్ఎన్ఎల్ మూర్తి, పిఈటి సూర్యకుమారి, ఉపాధ్యాయలు అభినందించారు.

## లిఖిత్ కు ఆకెళ్ళ అభినందన



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 2:** లీడ్ ఐఏఎస్ జూనియర్స్ వారు నిర్వహించిన ప్రపంచ స్థాయి మాక్ ఐఏఎస్ పోటీ పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిన నేలపూడి లిఖిత్ కార్తికేయను హైదరాబాదులో ప్రముఖ సివిల్ సర్వీసెస్ ట్రైనర్, వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆకెళ్ళ రాఘవేంద్ర అభినందించారు. సరైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని పాఠశాల విద్యార్థి దశ నుండి క్రమశిక్షణతో పట్టుదలతో ఆ దిశగా కృషి చేస్తే ఐఏఎస్ కల సాకారం అవుతుందని ఆయన అన్నారు. ఈ దిశగా అడుగులు వేస్తూ ప్రతిభను కనబరిచిన లిఖిత్ తన లక్ష్యాన్ని చేరుకుంటాడని ఆశాభావం వ్యక్తం చేశారు. తన శిక్షణలో ఇప్పటివరకు దాదాపు 1000 మంది సివిల్ సర్వీసులతో పాటు ఇతర సర్వీసులలో విజేతలుగా నిలిచారన్నారు.

## రావులపాలెం నుంచి కనిపించిన అపూర్వ మేఘ సోయగం



**రావులపాలెం పెన్ పవర్ డిశంబర్ 2:**రావులపాలెం జొన్నాడ బ్రిడ్జ్‌పై నిలబడి యూటీ కోడెకెనాల్ వైపు చూసిన ప్రతి ఒక్కరిని అక్కడి సహజసౌందర్యం మంత్రముగ్ధులను చేస్తోంది. తెల్లవారుజామున చల్లని తేమతో ఏర్పడిన దట్టమైన మబ్బులు కోడెకెనాల్ పర్వతాలను పూర్తిగా ఆవహించాయి. ఈ మబ్బులు కొండలను చుట్టుముట్టిన తీరు చూస్తే మంచుతో కప్పుకున్న కొండ ప్రాంతాలను తలపిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించాయి.తేమ, మేఘాలు, చల్లని గాలికలిసిపోవడంతో కోడెకెనాల్ పర్వతాల రూపమే మారిపోయి మరింత సహజసిద్ధ అందంతో మెరిసిపోయాయి. జొన్నాడ బ్రిడ్జ్ పై ప్రయాణించే వారికి ఈ దృశ్యం నైరుతి మేఘాల నడుమ నిలిచిన మంచు కొండల్లోకి వచ్చిన అనుభూతిని కలిగిస్తోంది.

కాలుష్యంలేని స్వచ్ఛమైన వాతావరణం, తేమతో కూడిన మేఘరాశులు కలిసి ఉదయం పూట చూడటానికి అరుదైన దృశ్యాన్ని అందించాయి. మొన్నటి వరకూ సాధారణంగా కనిపించే పర్వతాలు, ఈరోజు మబ్బుల మబ్బిరిసిన అందాలతో పర్యాటక ప్రదేశాలను తలపించి మనసును పరచుకున్నాయి.ప్రాంత ప్రజలు, ప్రయాణికులు ఈ అరుదైన సోయగాన్ని చూసి ఆనందం వ్యక్తం చేస్తూ, ఇలాంటి దృశ్యాలు తరచూ కనిపిస్తే ఎంత బావుంటుందో అంటున్నారు.

# అన్న క్యాంటీన్లలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు

* ఇంచార్జ్ కమిషనర్ సత్యనారాయణ హెచ్చరిక



**కాకినాడ పెన్ పవర్, డిసెంబర్ 2:** అన్న క్యాంటీన్లలో ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ స్పష్టం చేశారు. మంగళవారం రమణయ్యపేటలోని అన్న క్యాంటీన్‌పై ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అల్పాహారం స్వీకరిస్తున్న ప్రజలతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు సేకరించారు. చట్నీల నాణ్యతపై పలువురు లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేయడంతో ఇంచార్జ్ కమిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆహార తయారీ, సరఫరాలో శుభ్రత, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. "ప్రజల ఆరోగ్యంపై రాజీకి అవకాశం లేదు. ఏ క్యాంటీన్‌లో అయినా నాణ్యత లోపాలపై వెంటనే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలకు శుభ్రమైన, నాణ్యమైన ఆహారం మరియు మంచినీరు అందించటం నిర్వాహకుల బాధ్యత" అని కమిషనర్ హెచ్చరించారు. ఈ తనిఖీలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ డి. పృథ్వీ చరణ్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఆర్. దుర్గారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# హనుమాన్ చాలీసా పారాయణంతో శాంతి, సౌభాగ్యం



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 2 :** హనుమాన్ చాలీసా పారాయణంతో ప్రతీ గృహం శాంతి, సౌభాగ్యాలతో విరాజిల్లుతుందని భగవద్గీత ప్రచార సేవా సమితి అధ్యక్షుడు, సనాతన ధర్మ గీతా ప్రచారకులు మల్లిఖార్జునస్వామి అన్నారు. 68వ గీతా జయంతి ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని కాండ్రకోట గ్రామంలో మంగళవారం హనుమాన్ చాలీసా పారాయణం, హరి నామస్మరణ, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీతా యువజన సంఘం అధ్యక్షుడు తాటికొండ వెంకటేశ్వరరావు, భగవద్గీత ప్రచార సేవా సమితి కార్యదర్శి సత్యకుమార్, గంటా రామస్వామి, ఒబిలిశెట్టి తమన్న, వీరవేణి, ఒబిలిశెట్టి నాగభూషణం, వెంకట విజయలక్ష్మి, పోసిన రామకృష్ణ, చిక్కాల తిరుమలనాయుడు, బచ్చు సత్యనారాయణ, గవరసాన గణేశ్వరరావు, పలు గ్రామాలకు చెందిన భక్త బృందాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర క్యాన్సర్ చికిత్సకు కొత్త దిశ

* ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నపై కేంద్రం కీలక సమాధానం



**కాకినాడ/అమరావతి, పెన్ పవర్, డిసెంబర్ 2:** ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర క్యాన్సర్ చికిత్స సేవలను విస్తరించేందుకు అవసరమైన కేంద్ర సహకారం విషయంపై రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు మంగళవారం పార్లమెంట్‌లో ప్రశ్న లేవనెత్తారు. దీనికి స్పందించిన కేంద్ర ఆయుష్ శాఖ రాష్ట్ర మంత్రి (స్వతంత్ర హోదా) ప్రతాప్ రాయ్ జాధవ్, దేశంలో అమలులో ఉన్న సమగ్ర క్యాన్సర్ కేర్ కార్యక్రమాలు మరియు ఆంధ్రప్రదేశ్‌కు లభిస్తున్న ప్రయోజనాలను వివరించారు. ఆధునిక వైద్యం–ఆయుష్ విధానాలను కలిపి క్యాన్సర్ రోగులకు సమగ్ర చికిత్స అందించే దిశగా కేంద్ర ప్రభుత్వం బలంగా పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఇందుకోసం కొట్టక్కల్ ఆర్య వైద్యశాల, ముంబై టాటా మెమోరియల్ వంటి సంస్థల్లో ప్రత్యేక సమగ్ర చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేశారని, అలాగే ఏఐఐఏ – ఏఐఐఎంఎస్ ఝజ్జర్, గోవా మెడికల్ కాలేజ్‌లలో సంయుక్త పరిశోధన యూనిట్లు పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో సీఎం నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో రాష్ట్ర ఆరోగ్యరంగంలో సమగ్ర వైద్య విధానాల ప్రోత్సాహానికి తగిన చర్యలు జరుగుతున్నాయని, దీనికి కేంద్ర సమాధానం మరింత బలాన్నించినట్లు వ్యాఖ్యానించారు. కృష్ణా జిల్లాలో సీసీఆర్హ హెచ్ –డిజిహెచ్ ఎస్ సంయుక్తంగా 2017–2020 మధ్య అమలు చేసిన పైలట్ ప్రాజెక్ట్‌లో హోమియోపతి, యోగా పద్ధతులను ఎన్ సీపీడీసీఎస్ కార్యక్రమంతో కలిపి క్యాన్సర్ రోగులకు సాయం అందించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రంలో సమగ్ర క్యాన్సర్ చికిత్సకు బలమైన పునాది వేసిందని పేర్కొన్నారు. తిరుపతిలోని సిద్ధ వైద్య పరిశోధన విభాగం – స్విమ్స్ సంయుక్త కార్యక్రమం ద్వారా రోగులకు అందుతున్న సేవలను కూడా కేంద్రం ప్రశంసించింది. కేంద్రం ఇచ్చిన సమాధానంపై ఎంపీ సానా సతీష్ బాబు స్పందిస్తూ, రాష్ట్రంలోని మరింత సంఖ్యలో జిల్లాలకు సమగ్ర క్యాన్సర్ చికిత్స కేంద్రాలను విస్తరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. "సమగ్ర వైద్య విధానం రోగులకు ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, కుటుంబాలకు ధైర్యాన్ని ఇస్తుంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో సమన్వయం కొనసాగిస్తాను" అని అన్నారు. పార్లమెంట్‌లో జరిగిన ఈ చర్చ ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర క్యాన్సర్ చికిత్స సేవల విస్తరణకు నూతన మార్గం సృష్టిస్తోందని ఆరోగ్య నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ప్రణాళికాబద్ధంగా ధాన్యం సేకరణ చేపట్టాలి

* రాష్ట్ర పౌర సరఫరాల శాఖ చైర్మన్ తోట సుధీర్



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 2 :** ఖరీఫ్ సీజన్ లో ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ చైర్మన్ తోట సుధీర్ వ్యవసాయాధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని కాండ్రకోట గ్రామంలో ధాన్యం ఆరబెట్టిన కల్లాలను మంగళవారం ఆయన వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ కేంద్రాలు, గోనె సంచుల నిల్వలు, ఈ–క్రాప్ నమోదు, ధాన్యం సేకరణకు ఉపయోగించే వాహనాలు, హమాలీలు, రైస్ మిల్లర్ల దగ్గర నుంచి బ్యాంకు గ్యారంటీలు వసూలు వంటి అంశాలను వ్యవసాధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ అంతా సజావుగా సాగేందుకు రెవిన్యూ, పౌర సరఫరాలు, సహకార, ట్రాన్స్ పోర్టు, కార్మిక శాఖల సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ధాన్యం సేకరణలో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ రైతు సేవా కేంద్రంలో అవసరమైన సిబ్బంది, తేమ శాతం యంత్రాలు, గోనె సంచులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. దళారులు, మధ్యవర్తులు ప్రమేయం లేకుండా రైతులు నష్టపోకుండా రైతు పండించిన ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కనీస మద్దతు ధర పొందేలా అధికారులు కృషి చేయాలన్నారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు అవసరమైన వాహనాలను, హమాలీలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. దళారులను ఆశ్రయించకుండా ధాన్యం విక్రయానికి రైతు సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకి సంబంధించి గోనె సంచులు, తదితర సౌకర్యాలు అందుబాటులో ఉంచామని, దిత్వా తుఫాను కారణంగా ధాన్యాన్ని భద్రపరుచుకోవాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని తక్షణమే కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ధాన్యం కొనుగోలు సిబ్బందికి సూచించారు. వచ్చే రబీ సీజన్ కి ప్రతీ గ్రామంలో ధాన్యాన్ని ఆరబెట్టడానికి డ్రయ్యర్లు ఏర్పాటు చేస్తామని, అలాగే యూరియా కొరత లేకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కొమ్మోజు సంజయ్ కుమార్, వ్యవసాయ విస్తరణాధికారి బి. రాగ స్రవంతి, గ్రామ వ్యవసాయ సహాయకులు గణేశ్వరరావు, ప్రవల్లిక, కె. అఖిల్, అమృత వర్షిణి, తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెం ఎస్వీఆర్ సర్కిల్ లో ఆక్రమణల తొలగింపు

మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణలో చర్యలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 02 :** తాడేపల్లిగూడెం హౌసింగ్ బోర్డు ప్రాంతంలోని ఎస్వీఆర్ సర్కిల్ లో అక్రమంగా ఏర్పాటు చేసిన షాపులపై మున్సిపల్ అధికారులు మంగళవారం తొలగింపు చర్యలు చేపట్టారు. పట్టణ అభివృద్ధి మరియు సుందరీకరణలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ ఎమ్. ఏసు బాబు తెలిపారు.

టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ జగదీష్ పర్యవేక్షణలో మున్సిపల్ సిబ్బంది, కార్మికులు కలిసి ఆక్రమణల తొలగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎస్వీఆర్ సర్కిల్ ను అందంగా తీర్చిదిద్దే పనులు కొనసాగుతున్నాయని, అందులో భాగంగా అక్రమంగా ఉన్న నిర్మాణాలను తొలగిస్తున్నామని తెలిపారు.

అదే ప్రాంతంలో 'ఐ లవ్ యు అనే బోర్డు ఏర్పాటు చేసే కార్యక్రమం కూడా ప్రారంభమైందని, దీనితో పట్టణానికి ఒక కొత్త అందం చేరుతుందని కమిషనర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# షరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సొసైటీ సేవలు సద్వినియోగం చేసుకోండి

* ఎంపీడీవో లక్ష్మణరావు



**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 2:** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల ఆరోగ్య భద్రత కోసం పనిచేస్తున్న షరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సొసైటీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో లక్ష్మణరావు సూచించారు.

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో షేరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిల్ సిబ్బంది ఎంపీడీవో లక్ష్మణరావు ను మర్యాదపూర్వకంగా కలిసి టైఫాయిడ్ వ్యాక్సిన్ కు సంబంధించిన వివరాలను ఆయనకు వివరించారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కువ శాతం ప్రజలు మలేరియా టైఫాయిడ్ బారిన పడుతున్నారు వాటి నివారణ కొరకు సెరీన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిల్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా ప్రజలకు టైఫాయిడ్ గురించి గ్రామాల్లో అవగాహన కలిగిస్తూ టైఫాయిడ్ విష జ్వరాలు గ్రామాల్లో విజృంభించకుండా ఉండేందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రజలకు షేరిన్ సేవా సంస్థ సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. షెరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిల్ సొసైటీ వారు గిరిజనులకు ఆరోగ్యం పట్ల సేవలు అందించేందుకు ముందుకు వచ్చినందుకు ఆయన అభినందించారు. ప్రజా ప్రతినిధులు సర్పంచులు ప్రజలు వీరికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు . అనంతరం

గంగవరం, పిడతమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు భావన, వనిత లను స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కలిసి వారి సేవలు గురించి వివరించారు.

ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాలు మేరకు సంస్థకు తమ వైద్య సిబ్బంది పూర్తి సహాయ సహకారాల అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిల్ సొసైటీ గంగవరం సూపర్వైజర్ బి శ్రీను, మండల కోఆర్డినేటర్ రమణమ్మ ఫీల్డ్ ఆఫీసర్స్ వై ఆర్ కె ప్రసాద్ , నాగరత్నం విజయలక్ష్మి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ ను సద్వినియోగం చేసుకోవాలి.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 2:** ఉచిత ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని చిరు వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని డి.ఆర్.డి.ఎ, డి పి ఎం,బాబురావు, నాన్ ఫామ్ ఏపీఎం, విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ అధికారి సందీప్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కిర్లంపూడి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పరిశ్రమల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఏపీఎం, శరకణం వేదకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ,డీపీఎం,బాబురావు నాన్ ఫామ్ ఏపీఎం, విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ అధికారి సందీప్ పాల్గొని చిరు వ్యాపారులకు ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీసీలు,ఎన్ బుల్లియ్య,వై లోవరాజు,ఎన్ శాంతా,ఎం ఎస్ ఓ బి లు,ప్రేమ జ్యోతి, నాగలక్ష్మి లు , అకౌంటెంట్ సంధ్య, వివోఏలు, లబ్ధిదారులతో పాటు, పరిశ్రమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కోనసీమలో పద్మశ్రీ మందకృష్ణ మాది కి ఘన స్వాగతం



**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్2:** కోనసీమ జిల్లా పర్యటనలో భాగంగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఘన స్వాగతం లభించింది. రావులపాలెం కోనసీమ ముఖద్వారం వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మర రాఘవ ఆధ్వర్యంలో భారీ గజమాల, పలుకరింపులతో స్థానిక నాయకులు, కార్యకర్తలు చేరుకుని ఆయనకు ప్రత్యేక ఆతిథ్యం అందించారు. పద్మశ్రీ రాగానే ప్రాంతమంతా ఉత్సవ వాతావరణం నెలకొంది.

మంద కృష్ణ మాదిగ కాన్వాయ్ కొత్తపేట వైపు చేరుకోగా, మార్గమంతా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు జెండాలు ఊపుతూ, నినాదాలతో స్వాగతం పలికారు. కొత్తపేటలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, ఎం.ఎస్.పీ జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ సత్తిబాబు మాదిగను ఆయన ప్రత్యక్షంగా పరామర్శించారు. ఇటీవల ఆయన ఎదుర్కొన్న ఇబ్బందులు, ఆరోగ్య పరిస్థితి, సంఘటిత పరిస్థితులపై మంద కృష్ణ మాదిగ అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, తమతో ఉద్యమ శక్తి ఎల్లప్పుడూ నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అంబేద్కర్ సిద్ధాంతాలు, సామాజిక న్యాయం, మాదిగ రిజర్వేషన్ల ఉద్యమంపై మాట్లాడుతూ, అన్ని మాదిగ సంఘాలు ఏకం కావాలని సందేశం ఇచ్చారు. ప్రాంతీయ నాయకులు, యువత, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పర్యటనకు విశేష స్పందన లభించింది.

# గంగవరంలో మన డబ్బులు మన లెక్కల పై అవగాహన ర్యాలీ




**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 2:** మహిళా సంఘాలకు చెందిన ప్రతి సభ్యురాలు మన డబ్బులు మన లెక్కలు పై అవగాహన కలిగి ఉండాలని వెలుగు ఏపిడి డేగలయ్య సూచించారు. సోమవారం స్థానిక మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు ఆధ్వర్యంలో మన డబ్బులు మన లెక్కల పై మహిళా సంఘాల ప్రతినిధులు శిక్షణా తరగతులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ డి డేగలయ్యే మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని ఎంపిక చేసిన గ్రామ సమైక్యల ప్రతినిధులకు అవగాహన సదస్సులను శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణరావు ,ఏపిఎం అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం




**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్: 2:** గ్రామాల్లో స్థానిక రైతు సేవా కేంద్రం వద్ద రైతుల పొలాలకు క్షేత్ర సందర్శనతో పాటు రైతుల పొలాల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమమన్ని మండల వ్యవసాయ అధికారి గౌరి దేవి ఏడిఏ శశి బింధు నిర్వహించారు.

అనంతరం గ్రామల్లోని ప్రజలతో స్థానిక సీతానగరం మండలము లోని పలు రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రైతులు పంటలు వేసుకుని మొదలు పంట నూర్పులు చేసేంతవరకు ఎప్పటికప్పుడు స్థానిక వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకొని అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉంటుందని వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోని రైతులు రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల పై దృష్టి సారించాలని తద్వారా వేసిన పంటలలో పెట్టుబడులు తగ్గి అధిక దిగుబడి సాధించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు .ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమం వారంలో ప్రతి మంగళ,బుధవారాలలో ప్రతి గ్రామంలో పొలాలను సందర్శించి రైతులకు యజమాన్య పద్ధతుల గురించి వివరిస్తాము అని అన్నారు. అలాగే ప్రతి మహిళా రైతు పాడి పరిశ్రమ పై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయమే లాభసాటిగా ఉంటుందని తెలిపారు . రైతులతో అగ్రికల్చర్ అసిస్టెంట్లు అందుబాటులో ఉంటున్నారో లేదో అని తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో డీఈవో టెక్నికల్ అసిస్టెంట్లు అందుబాటులో ఉంటున్నారా లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో రైతన్న మీకోసం సభలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎంఆర్సి ఆధునికరణకు ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**రంపచోడవరం/గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 2:** వివిధ శిక్షణా కార్యక్రమాలు, అధికారిక సమావేశాలు నిర్వహించేందుకు ప్రాజెక్ట్ మానిటరింగ్ రిసోర్స్ సెంటర్ (పీఎంఆర్సి) ను ఆధునికీకరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు.మంగళవారం ఆయన రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్‌తో కలిసి పీఎంఆర్సి భవనాలు, యూత్ ట్రైనింగ్ సెంటర్‌ను పరిశీలించారు. పీఎంఆర్సి సమావేశ హాల్లో ప్రస్తుతం ఉన్న జీడి పిక్కల ప్రాసెసింగ్ పరికరాలను స్థానాంతరం చేసి భద్రపరచాలని సూచించారు. ఇకపై ఈ హాల్లో వివిధ శిక్షణా కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.అలాగే పీఎంఆర్సి లో కనీసం 50 మంది వసతి కలిగే విధంగా గదులను సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. పీఎంఆర్సి ప్రాంగణంలో ఎన్ని కార్యాలయాలు పనిచేస్తున్నాయో సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆయన అధికారులను కోరారు. ప్రాంగణంలో పారిశుధ్యాన్ని ఎప్పటికప్పుడు కాపాడేలా చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశించారు.తదుపరి యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో ఉన్న ప్రతి గదిని పరిశీలించిన కలెక్టర్, అవసరమైన మరమ్మత్తులు, సదుపాయాలపై అధికారులతో చర్చించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, ఏపీడీ వెలుగు దేగలయ్య, ఏపీఎం అప్పారావు, డీఈలు నాగరాజు, గౌతమి, డిప్యూటీ తహసిల్దార్ జిలాని, ఆర్ఐ నిర్మల, వీఆర్వోలు రాజు, శివకుమార్, వైటిసి మేనేజర్ సుధీష్, మండల సర్వేయర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించడం దుర్మార్గం.

-వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 2:** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం గవర్నమెంట్ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించడం దుర్మార్గమైన చర్య అని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడు నుండి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ పూర్తి చేసుకుని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు బెహరా దొరబాబు ఆధ్వర్యంలో వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబుకు పత్రాలు అందజేయడమే కాకుండా, నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా గిరిబాబును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు ప్రత్తిపాడులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన వైసీపీ నాయకులను, కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మండలం వైసిపి అధ్యక్షుడు రామిశెట్టి నాని, ఉప సర్పంచ్ మదినే నూకరాజు, పినిశెట్టి ప్రకాష్, కొండబాబు సత్యానందం పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.

# తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**కిర్లంపూడి, పెన్ పవర్ డిసెంబర్ 2:** కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి మహోత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయం వద్ద తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో సర్పంచ్ తుమ్మలపల్లి సాయిగుణశేఖర్ పర్యవేక్షణలో మంగళవారం మహా అన్న సమారాధన నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల ప్రజలు సుబ్రమణ్యేశ్వర స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదములు స్వీకరించారు. జనసేన పార్టీ స్టేట్ ప్రోగ్రామింగ్ కమిటీ కోఆర్డినేటర్ తుమ్మలపల్లి సాయి చందు ఏర్పాట్లను పర్యవేక్షించారు. జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం షష్టి మహోత్సవాలు అనంతరం ఈ మహా అన్న సమారాదాన నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి దాదాపు 20వేల మంది పైగా భక్తులు హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ తోట సుధీర్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, కాకినాడ పార్లమెంట్ ఎలక్షన్ ఇంచార్జ్ తోట నవీన్, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, జగ్గంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జనపరెడ్డి బాబు, ఎంపీపీ తోట రవి, జడ్పీటీసీ తోట గాంధీ,తామరాడ ఎంపిటీసీ గోకేడ రాజా,రామవరం ఎంపిటీసీ దొడ్డా శ్రీను, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, దాసరి తమ్మన్న దొర, వరుపుల తమ్మయ్యబాబు, సూరంపాలెం బాలు, మేడిబోయిన శ్రీను,పాఠంశెట్టి రమేష్, దాడి చినబుజ్జి, గంధం ప్రభాకర్,ఎల్లపు దొరబాబు,మాదారపు వీరబాబు, మరిసే రామకృష్ణ,గవర సుధాకర్, గోనశివ, మురళి కృష్ణ, తేజ, నాని, దోసపాటి సుబ్బారావు, కాయల మణికంత, పాలెం బాబీ పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు జిల్లా కార్యదర్శులు, వీర మహిళలు తదితర ప్రముఖులు హాజరై సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకుని అన్న ప్రసాదములు స్వీకరించారు.

# ఎస్ కే ఆర్ ఉమెన్స్ కాలేజీ హాస్టల్లో రూ. 7.5 బాత్రూములు మరమ్మతులు

## హాస్టల్ నిర్వహణ కోరుతూ విద్యాశాఖకు లేఖ రాసినట్లు హితకారిణి సమాజం చైర్మన్ వెల్లడి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,డిసెంబర్,2**
నవయుగ వైతాళికుడు, సంఘసంస్కర్త, శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు , ఆయన సతీమణి శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి పుణ్య దంపతుల ఆశయాలను కొనసాగించే విధంగా హితకారిణి సమాజం పాలకమండలి నడుచుకుంటుందని చైర్మన్ డాక్టర్ ప్రదీప్ కుమార్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో హయాంలో ఉన్న పాలకమండలి కొంతమంది కుమ్మక్కయి కందుకూరి వీరేశలింగం దంపతుల ఆశయాలను భ్రష్టు పట్టించారని వాటిని సరిదిద్దే ప్రక్రియ చేపట్టామన్నారు. స్థానిక ఎస్ కే ఆర్ ఉమెన్స్ కాలేజీ హాస్టల్ ప్రాంగణంలో మంగళవారం నూతన పాలకమండలి సభ్యులు, మాజీ చైర్మన్ల తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ, ప్రస్తుతం విద్యాశాఖ ఆధీనంలో ఉన్న మహిళ హాస్టల్ ను హితకారిణి సమాజం ఆధీనంలోనికి మార్చాలని లేఖ రాశామని, విద్య శాఖ మంత్రి లోకేష్ దృష్టికి స్థానిక సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు తీసుకువెళ్లినట్లు ఆయన తెలిపారు. ఆ ప్రక్రియ కొనసాగుతుండగానే నూతన పాలకమండలి చొరవ తీసుకొని మహిళా విద్యార్థులనీ ల పెండింగ్ సమస్యగా ఉన్న బాత్రూముల మరమ్మత్తులను సుమారు రూ.7.50 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్నట్లు తెలిపారు. వీటితోపాటు స్లాబ్ లీకేజీలు వంటి చిన్నచిన్న మరమ్మత్తు పనులు కూడా చేపడతామన్నారు. గత ప్రభుత్వంలో హయాంలో అప్పటి పాలక మండలి సభ్యులు, కొంతమంది చేసిన ఆర్థికపరమైన అవకతవకలపై విచారణ కోరతామన్నారు. మాజీ చైర్మన్ చల్లా శంకర్రావు మాట్లాడుతూ, హాస్టల్ లో నాలుగు దశల్లో బాత్రూములను మరమ్మతులు చేపట్టే విధంగా ప్రణాళిక ప్రణాళిక చేసుకోవాలని చెప్పారు. గత ప్రభుత్వంలో ఏర్పాటైన పాలకమండలికి హితకారిణి సమాజం, దాతల ఆశయాలు అంటే ఏంటో తెలియని వాళ్ళకి బాధ్యతలు అప్ప చెప్పారని వారు సంస్థలను, ఆస్తులను ఆశయాలను అస్థవ్యక్తం చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని విమర్శించారు. మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ ఆది రెడ్డి అప్పారావు మాట్లాడుతూ
ప్రతిష్టాత్మకమైన హితకారిణి సమాజం ఎంతోమంది చైర్మన్ల, పాలక మండలి పనిచేసాయని వారందరూ దాతలు0 ఆశయాలను పరిరక్షిస్తూ, విద్యార్థినుల, విద్యాసంస్థల అభివృద్ధికి పాటుపడ్డారన్నారు.
ఈ సమావేశంలో డైరెక్టర్లు బండారు శ్రీనివాసు, ఆదిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ నాగలక్ష్మి మేడపాటి ఉమా సాయి, శ్యాము, వార్డెన్ విసాలక్షి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ముందస్తు భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 2 :** రైతన్న మీకోసం కార్యక్రమం సందర్భంగా బుధవారం తూర్పుగోదావరి జిల్లాకు విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ముందస్తు భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ పరిశీలించారు. ఈ సందర్భంగా క్రింది స్థాయి పోలీసు అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేస్తూ ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాలలో బందోబస్తు పటిష్టంగా ఉండాలని, సిఎం తిరుగు ప్రయాణం అయ్యే వరకూ ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా గట్టి భద్రత కల్పించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిసెంబర్ 3 న తూర్పుగోదావరి జిల్లాలోని నల్లజర్ల గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో, పర్యటన సజావుగా కొనసాగేలా సభా వేదిక, హెలిప్యాడ్, తదితర ప్రాంతాలలో అడ్వాన్సుడ్ సెక్యూరిటీ లైయిజన్ నిర్వహించారు. అధికారులు చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యల పై ఎస్పీ నరసింహ కిషోర్ దిశా నిర్దేశం చేసారు. హెలిప్యాడ్, కాన్వాయ్, ప్రజా వేదిక వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగరాదని, కార్యక్రమ నిర్వహణలో లోటుపాట్లకు తావు లేకుండా



అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్.బి.ఎం మురళీకృష్ణ , అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) ఏ.వి సుబ్బరాజు , అడిషనల్ ఎస్పీ (ఏ.ఆర్) ఎల్. చెంచి రెడ్డి , డి.ఎస్.పి( ఎస్ బి) బి. రామకృష్ణ , జోనల్ డిఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# అక్కిన శేషు, వేములపల్లి సుధీర్‌లను అభినందించిన ముఖ్యమంత్రి

**ఉంగుటూరు, పెన్ పవర్ నవంబర్ 02:** నల్లమాడులో సీఎం పర్యటనను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన టీడీపీ నాయకులు అక్కిన శేషు, వేములపల్లి సుధీర్‌ల సేవలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.
సోమవారం నల్లమాడులో జరిగిన పార్టీ క్యాడర్ సమావేశం అనంతరం సీఎం పార్టీ నాయకులతో కలిసి ఫోటోలకు పోజులిచ్చారు. అనంతరం హెలిప్యాడ్ నిర్మాణం, పబ్లిక్ మీటింగ్ వేదిక ఏర్పాట్లు, ప్రాంగణ అభివృద్ధి పనులు, జనసమీకరణ తదితర కార్యక్రమాల్లో అఖండంగా శ్రమించి బాధ్యతాయుతంగా పని చేసిన శేషు, సుధీర్‌ల సేవలను జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.వారి కృషి పట్ల ప్రశంస వ్యక్తం చేసిన సీఎం, అక్కిన శేషు, వేములపల్లి సుధీర్




ల భుజంపై చేయివేసి అభినందించారు.

# మాలల ఆత్మీయ సమ్మేళనానికి కంకణం.. జిల్లా మాల జేఏసీ పిలుపు



**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్2:** ఈనెల 13న అమలాపురం కేంద్రంగా జరగనున్న మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని జిల్లా మాల జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. సోమవారం రావులపాలెం ఆదిలక్ష్మి నగర్‌లో శ్రీధర్ అధ్యక్షతన ఆత్రేయపురం – రావులపాలెం మండలాల మాల జేఏసీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా డీబీ లోక్ మాట్లాడుతూ, సమ్మేళనానికి జిల్లా వ్యాప్తంగా దాదాపు రెండు లక్షల మంది హాజరుకానున్నారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఎవ్వరూ నిర్లక్ష్యం చేయకుండా మాలల ఉనికి–సత్తాను చాటి చెప్పే విధంగా ప్రతి కుటుంబాన్ని సమ్మేళనానికి తీసుకురావాలని కోరారు.తరువాత జాతీయ రహదారి పక్కన ఉన్న అంబేద్కర్ కాంస్య విగ్రహం వద్ద సమ్మేళన ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. కార్యక్రమంలో జంగా గౌతం, వై.వి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జంబోరీలో ప్రతిభ చాటిన పెదతాడేపల్లి గురుకులం విద్యార్థులు

దేశవ్యాప్తంగా 20 వేల మందిలో నిలిచిన ప్రతిభ ద- బ్యాండ్ పోటీలో %ూ% గ్రేడ్




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 02 :** ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలో నవంబర్ 23 నుండి 29 వరకు అత్యంత వైభవంగా జరిగిన జాతీయ జంబోరీ (%చీఞఅఈఖీశ్రీ ఝఏశీతీవవ%)లో పశ్చిమ గోదావరి జిల్లా పెదతాడేపల్లి గురుకులం విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. ప్రతి నాలుగేళ్లకోసారి జరిగే ఈ జంబోరీ, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ 75 సంవత్సరాల డైమండ్ జూబిలీ వేడుకల సందర్భంగా నిర్వహించబడగా, దేశవ్యాప్తంగా సుమారు 20,000 మంది స్కౌట్స్ మరియు గైడ్స్ పాల్గొనడం విశేషం.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి మొత్తం 450 మంది విద్యార్థులు పాల్గొనగా, వారిలో పెదతాడేపల్లి గురుకులం నుండి 56 మంది విద్యార్థులు ప్రతినిధులుగా హాజరయ్యారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన 10 పోటీలలో 9 పోటీలలో అత్యుత్తమ గ్రేడులు సాధించారు. ముఖ్యంగా బ్యాండ్ ప్రదర్శనలో %ూ% గ్రేడ్ అందుకోవడం సంస్థకు గర్వకారణంగా నిలిచింది.
విద్యార్థుల ప్రయాణ వ్యయాల కోసం తాడేపల్లిగూడెం నియోజకవర్గ %మీూూ% మరియు ప్రభుత్వ విప్ శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారు ?10,000 ఆర్థిక సహాయం అందించగా, వారి కార్యాలయం ద్వారా మొత్తం కార్యక్రమ పర్యవేక్షణ జరిగిందని నిర్వాహకులు తెలిపారు. జంబోరీ అనంతరం ప్రధానోపాధ్యాయులు రాజారావు ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు %మీూూ% గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా %ఐజుూ% వై. నారాయణ, %ఐజూ% శ్రీ శ్యామ్ సుందర్, శ్రీమతి %దీ%. ఉమాకుమారి, స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ ఉంగరాల నాగేశ్వరరావు విద్యార్థులను అభినందించారు.
అలాగే ప్రభుత్వ సహకారం అందించిన సామాజిక సంక్షేమ శాఖామాత్యులు డోలా శ్రీ బాల వీరంజనేయ స్వామి, ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ సెక్రటరీ వి. ప్రసన్న వెంకటేష్ %ఞూూ% గారికి ప్రిన్సిపాల్ రాజారావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ జాతీయ జంబోరీ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి గౌరవనీయులు శ్రీమతి ద్రౌపది ముర్ము గారు హాజరై విద్యార్థులను అభినందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
రాష్ట్రానికి, జిల్లాకు, గురుకుల సంస్థకు గౌరవం తీసుకొచ్చిన ప్రతిభావంతులైన విద్యార్థులు, ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినందనలు.

# ప్రతి మనిషి దైవచింతనలో బ్రతకాలి - అందరు ఆనందంగా ఉండాలి

* ముస్లిం సోదరుల ధార్మిక సభకు 10 వేల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 02 :**
ప్రతి మానవుడు దైవ చింతనలో బ్రతకాలి, అందరూ ఆనందంగా ఉండే సమాజ నిర్మాణం మన అందరి ధ్యేయమని రాష్ట్ర విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముస్లిం మైనారిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని మర్యాదపూర్వకంగా కలిసి, త్వరలో జరిగే ముస్లిం ధార్మిక సభ నిర్వహణకు సహకారం కోరారు.
వారి అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఈ కార్యక్రమం నిమిత్తం 10,000 ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సహాయం అందజేయడం యువనాయకులు బొలిశెట్టి రాజేష్ చేతుల మీదుగా జరిగింది.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "మతాలు మనిషిని మంచివాడిగా మారుస్తాయి. మత భావాలు ఐక్యత, ప్రేమ, సౌహార్థాలను పంచే వేదికలు. మతాలకు అతీతంగా మనందరం మానవత్వంతో నడచుకుంటే సమాజం శాంతి, ప్రేమ భరితంగా ఉంటుంది" అన్నారు.
కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ బాజీ, పెద్ద మసీదు ఉపాధ్యక్షులు షేక్ షంషుద్దీన్, కాజా, మౌలానా, మునీర్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# తాళ్లపోడు లో డెంగీ కేసు నమోదు.



**కె గంగవరం పెన్ పవర్ డిసెంబర్ 2:** కె గంగవరం మండలం పేకేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాళ్లపోడు గ్రామంలో ఒక డెంగీ కేస్ నమోదు కాగా జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరావు సోమవారం డెంగీ కేసును పరామర్శించారు.ఈకేసు ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉందని చెప్పారు.జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ దోమలు అభివృద్ధి చెందకుండా ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చేయాలన్నారు.ప్రజలందరూ ఫ్రైడే డ్రైడే పాటించాలి.దీనిద్వారా దోమల అభివృద్ధిన్ని తగ్గించవచ్చు. ఫీవర్ సర్వేని పరిశీలించారు.సిబ్బందికి తగు ఆదేశాలు ఇచ్చారు.తదుపరి పేకేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుచున్న ఆశా మీటింగులో సిబ్బందికి దోమకాటు ద్వారా వచ్చే వ్యాధుల పై అవగాహనా కల్పించారు.ల్యాబ్ రికార్డ్ లను పరిశీలించి తగిన ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ భీషప్ డా శ్రీలక్ష్మి, డా రేఖా రాణి,ఎంపీహెచ్ఈవో మూర్తి,సూపర్వైజర్లు ఎంఎల్ హెచ్పీలు ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు

## క్యాన్సర్ పై ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లకు అవగాహన సదస్సు



**పెన్ పవర్ నవంబర్ 02:**క్యాన్సర్ వ్యాధి పై రాజమహేంద్రి మహిళా కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లకు రత్నంపేట ఏరియాలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
కాకినాడ మెడికేర్ హాస్పిటల్ డాక్టర్ పృధ్వి ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లకు క్యాన్సర్ వ్యాధి పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ పృధ్వి మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో ఆరోగ్యం, సంతోషం , సంపాదన ఉంటే ఎటువంటి అనారోగ్యాలు దరి చేరవని అన్నారు. మహిళల్లో రెండు రకాల క్యాన్సర్లు ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉందని రొమ్ము క్యాన్సర్, గర్భసంచి ముఖ ద్వార క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. రొమ్ము క్యాన్సర్ ని స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవడం వల్ల ముందుగానే గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చు నన్నారు. గర్భసంచి ముఖద్వారం క్యాన్సర్ నానోగ్రఫీ టెస్ట్ ద్వారా తెలుసుకొని వ్యాక్సిన్ తీసుకుంటే ఆ వ్యాధిని ముందుగానే పూర్తిగా నిర్మూలించవచ్చునని విద్యార్థినీ లకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎం.కే.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ, ఎన్.ఎస్.ఎస్. శిబిరానికి విచ్చేసి క్యాన్సర్ పై అర్థమయ్యే రీతిలో వివరించిన డాక్టర్ పృథ్వి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. పి.ఓ దంటు వీర వెంకట్రావు, మాజీ పీ.వో. లక్ష్మీ ప్రవీణ, ఎన్.ఎస్.ఎస్. క్లర్క్ మౌనిక, శాంతి, సురేష్, కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 2:** తిరుమల శ్రీవారిని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, కోటనందూరు మండలం యూత్ కమిటీల పరిశీలకులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ఉదయం దర్శించుకున్నారు. వీఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వారికి వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ టీటీడీ బోర్డు చైర్మన్ బి ఆర్ నాయుడు ఆధ్వర్యంలో మన ప్రియతమ నాయకులు జ్యోతుల నెహ్రూ బోర్డు సభ్యులుగా తిరుమలలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారని ముఖ్యంగా వైకుంఠం నుండి భక్తులకు దర్శనం కల్పించడం, నాణ్యమైన నిత్యవసర వస్తువులతో అన్నదానం, ప్రసాదం తయారీ వంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఆ కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు జగ్గంపేట నియోజకవర్గ ప్రజలందరి పైన ఉండాలని కోరుకున్నానని అన్నారు.

## అన్నా క్యాంటీన్ నిర్మాణపుపనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి. సందీప్



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 2.** అన్నా క్యాంటీన్ భవన నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పనులు పూర్తి చేయాలని పబ్లిక్ హెల్త్ అసిస్టెంట్ ఇంజనీర్ గంది సందీప్ అన్నారు. గోపాలపురం పట్టణంలో నిర్మాణంలో ఉన్న అన్న క్యాంటీన్ భవన నిర్మాణ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన భవనానికి సంబంధించిన చుట్టూ ప్రహరీ గోడ, ముఖద్వారా గేటుకు నిర్మాణంలో తీసుకోవలసిన విషయాలపై సిబ్బందికిపలు సూచనలు చేశారు. అనంతరం సందీప్ మాట్లాడుతూ జిల్లాలో అనపర్తి, రాజానగరం, రంపచోడవరంలో నిర్మించిన అన్న క్యాంటీన్ భవన నిర్మాణ ప్రక్రియ పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. అదేవిధంగా కొలమూరు, గోపాలపురంలలో 60% పైగా భవన నిర్మాణం పనులు జరిగాయి అన్నారు. నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దనీ త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి ప్రార%శీ%భానికి సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ కర్రీ అజయ్, టీడీపీ నాయకులు జ్యేష్ట శ్రీధర్ తదితరులు ఉన్నారు

# సీఎం సభ ను విజయవంతం చేయాలి. రాము

**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 2.** నియోజకవర్గం లోని నల్లజర్ల లో జరిగే రైతన్న మీకోసం కార్యక్రమానికి కూటమి నాయకులు కార్యకర్తలు భారీగా తరలిరావాలని టిడిపి గోపాలపురం మండల అధ్యక్షుడు కొర్లపాటి శ్రీరామచంద్రరావు పిలుపునిచ్చారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో సమన్వయ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు భూ రెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినసమావేశంలో శ్రీరామచంద్రరావు మాట్లాడుతూ గ్రామస్థాయిలో బూత్, యూనిట్ క్లస్టర్ ఇన్ ఛార్జ్ లు ,గ్రామకమిటీ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఆయా అనుబంధ సంఘాల ప్రతినిధులు అందరూ సమన్వయం చేసుకొని కార్యకర్తలను రైతులను ఉదయం 8 గంటలకు ఏఎంసికి తీసుకు రావాలన్నారు. అక్కడినుండి అందరూబయలుదేరి భారీ ర్యాలీగా నల్లజర్ల సభా ప్రాంగణానికి చేరుకుంటామన్నారు. కూటమి నాయకులు గ్రామ గ్రామాన రైతులను, కార్యకర్తలను చైతన్యపరిచి సమావేశానికి హాజరయ్యేలా చూడాలన్నారు. బుధవారం స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో నల్లజర్లలో జరిగే రైతన్న మీకోసం కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు తో పాటు ప్రముఖులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు హెూతా రాజబాబు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు వేముల నాగరాజు, రాజమండ్రి పార్లమెంట్ రైతు కార్యదర్శి జేష్ట శ్రీనివాసరావు, గోపాలపురం, చెరుకుమిల్లి సొసైటీ అధ్యక్షులు వడ్లమూడి రమేష్ ,గద్దె హరిబాబు మండల తెలుగు యువత అధ్యక్షుడు పసుమర్తి రాఘవ చౌదరి, జేష్ట శ్రీధర్, ఏఎంసీ డైరెక్టర్ కూ నపోము ప్రసాద్ బాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ పడమట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## భీష్మ ఏకాదశికి ముస్తాబవుతున్న రథం



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 02:**మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి ఆలయానికి చెందిన రథం ముస్తాబవుతుంది. వచ్చే ఏడాది జనవరి 27 నుంచి ప్రారంభం కానున్న శ్రీ జనార్ధనస్వామి కల్యాణ మహోత్సవంతో పాటు, బీష్మ ఏకాదశి, రథ సప్తమి వేడుకల నాటికి ఈ రథాన్ని సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా స్థానిక ఎంపీడీఓ ఏ.రాజు, ఆయన కుటుంబ సభ్యులు కలసి సమకూర్చిన రూ 1.50 లక్షల వ్యయంతో ఆధునిక హంగులు, రంగులతో సర్వాంగ సుందరంగా తయారు చేసేందుకు ఆలయ కమిటీ చర్యలు చేపట్టింది. ఆలయ కమిటీ చైర్మెన్ బైరిశెట్టి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి బి.నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు ఖండవల్లి ప్రభాకరాచార్యులు, అంగర భగవాన్ ఆచార్యులు మంత్రోచ్ఛారణల మధ్య ఎంపీడీఓ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించి సోమవారం పనులను ప్రారంభించారు. పాలక మండలి సభ్యులు బొబ్బా రాంబాబు, డి.సత్యలక్ష్మి, చిన్నం సుబ్బలక్ష్మి, అయినవిల్లి శ్రీనివాస్, కొప్పాడి జై బాబు, కట్టా శ్రీనివాస్, దార దుర్గ భవాని, సబ్బవరపు రావయమ్మ, కట్టా రాజు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## రెండు రావి చెట్లకు పునర్జీవం కలిగించిన రోటరీ ఐకాన్ క్లబ్

### పర్యావరణ ప్రియులు హర్షం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 2:**నగరంలో రోడ్లు, విస్తరణ విద్యుత్తు లైన్ల ఆధునీకరణ, భవనాల అందానికి అడ్డుగా వస్తున్నాయని రకరకాల కారణాలు సంవత్సరాలుగా ప్రజలకు నీడనిస్తూ, పర్యావరణానికి దోహదపడుతున్న చెట్ల పాలిట శాపాలు గా మారాయి. నగరంలో ఇటీవల 50-100 సంవత్సరాలు దగ్గరగా పెద్ద పెద్ద చెట్లను విచక్షణ రహితంగా నరికి వేస్తున్న సంఘటనలు పర్యావరణ వేత్తలను, ప్రియులను ఆవేదనకు గురిచేస్తున్నాయి. గుడ్డిలో మెల్ల అన్నట్టుగా అక్కడక్కడ పర్యావరణాన్ని ఆకాంక్షించే సంస్థలు, వ్యక్తులు చెట్లను పునర్జీవంప చేసే యత్నాలు
పర్యావరణ ప్రియులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. తాజాగా నగరంలో ఒక పాత బిల్డింగ్ స్థలంలో సుమారు 50 సంవత్సరాల పైబడి రెండు రావి చెట్లు ఉన్నాయి. ఆ బిల్డింగు స్థానంలో నూతన బిల్డింగు నిర్మాణం చేయుచున్నారు. ఆ రెండు రావి చెట్లను తీసి మరొక చోటన వేయవలసిందిగా ఆ బిల్డింగు యజమాని రోటరీ ఐకాన్స్ క్లబ్బును కోరడం జరిగింది. ఒక రావి చెట్టుని స్థానిక గీతా అప్సర థియేటర్ వద్ద గల రెడ్డి వీరాస్వామి విగ్రహం దగ్గరలో 150 సంవత్సరాల వయసుగల రావి చెట్టు చనిపోయిన స్థానంలో నూతన చెట్టుని నాటాలని
రెడ్డి మణి కోరిక మేరకు నిలబెట్టడం జరిగిందని రోటరీ ఐకాన్ క్లబ్ పర్యావరణ డైరెక్టర్, ప్రాజెక్టు చైర్మన్ రేఖపల్లి దుర్గాప్రసాద్,



ఐకాన్స్ చార్టర్ ప్రెసిడెంట్ తీగెల రాజా లు తెలిపారు. రెండో చెట్టు ను బైపాస్ రోడ్డులో దానవాయి పేట మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో నిలపటం జరుగుతుందని
వారు తెలిపారు. రోటరీ ఐకాన్సు క్లబ్బు వయసు గల చెట్లు ఇళ్ళ నిర్మాణంలోనూ, రోడ్డు విస్తరణ, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకి అడ్డుగా వస్తున్న చెట్లను తిరిగి నాటే కార్యక్రమాన్ని తమ రోటరీ ఐకాన్సు క్లబ్బు సంస్థ చేపడుతున్నామని పర్యావరణ డైరెక్టర్, ప్రాజెక్టు చైర్మన్ రేఖపల్లి దుర్గాప్రసాద్, ఐకాన్స్ చార్టర్ ప్రెసిడెంట్ తీగెల రాజా తెలిపారు. ఈ కార్యక్రమంలో, రెడ్డి మణి , మండవిల్లి వెంకన్న బాబు,సెక్రెటరీ .రఘునాథరాజు, ఫాస్ట్ ప్రెసిడెంట్ ఇమ్మని వెంకట్ ,నాగబాబు, గట్టు వీరభద్రరావు , గ్రంధి రాజా, .జాన్ కిమిడి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

## పోలీసులు అప్రమత్తంగా ఉండాలి. ఎస్పీ నరసింహ కిషోర్



**గోపాలపురం/నల్లజర్ల, పెన్ పవర్, డిసెంబర్ 2.** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నల్లజర్ల రానున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ సూచించారు. మంగళవారం ఆయన పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ ప్రస్తుతం పరిస్థితులు కాస్త ఇబ్బందికరంగా ఉన్నాయన్నారు. హిడ్మా ఎన్కౌంటర్ తరువాత పోలీసులు జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి బందోబస్తుకి 1200 మంది సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనుమానాస్పదంగా ఎవరు సంచరిస్తున్న వెంటనే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి సభ పూర్తయ్యే వరకు ఎవ్వరు కూడా అజ్ఞాగ్రత్తగా ఉండొద్దని హెచ్చరించారు. సమావేశం ఏజెన్సీ ప్రాంతానికి దగ్గర్లో ఉన్న కారణంగా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని డిఎస్పి, సిఐ,ఎస్ఐలకు సూచించారు. ప్రతి ఒక్కరూ క్షుణంగా పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యుటీఎఫ్ వారిచే ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్స్ అందజేత



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 02:**మండలంలోని జొన్నాడ, ఆలమూరు ప్రభుత్వ జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు సీనియర్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు అస్మదుల్లా ఖాన్ ఆర్థిక సౌజన్యంతో ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వారిచే ముద్రించి, ప్రచురింపబడిన ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్ ను విద్యార్థులందరికీ ఉచితంగా అందజేశారు. 80 శాతం పైగా మార్కులు స్కోరు చేయడానికి అనువుగా ఈ పుస్తకం రూపొందించబడినదని విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్ చక్కగా వినియోగించుకొని పదవ తరగతి పరీక్షలలో మంచి ఫలితాలను సాధించాలని కోరుతూ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మెర్ల శ్రీనివాస, ఈ సందర్భంగా అస్మదుల్లా ఖాన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.ఏ.శ్రీనివాస్, యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షులు జి.పుత్ర కుమార్, ఉపాధ్యాయులు మాణిక్యలరావు, బి.గంగరాజు, మోహన్రావు, ఆదిత్య శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట కాలువలో పూడికతీత వేగవంతం



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 02:**మండలంలోని ఆలమూరు నుండి వెదురుమూడి వరకు ఉన్న పంట కాలువ పూడికతీత పనులు చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేగవంతం అయ్యింది. ఈ పంట కాలువ ద్వారా ఆలమూరు, చింతలూరు, పెద్దపళ్ళ, సందిపూడి, అంగర తదితర గ్రామాలకు సంబంధించిన వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తుందని శ్రీనివాస్ తెలియజేశారు. దీంతో పెదపళ్లకు చెందిన రైతుబిడ్డ శ్రీనివాస్ రైతుల కోసం చేస్తున్న సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఈ మేరకు పలువురు రైతులు ఆయన సేవ దృక్పథాన్ని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలి.




**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 02:**వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జి.నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ ఉత్తర్వులపై మండల కేంద్రంలోని సివిల్ కోర్టు సమీపంలో స్థానికులకు, కక్షిదారులకు వారు మంగళవారం ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాక్సిడెంట్లు తగ్గించుట కొరకు, రోడ్ సేఫ్టీ లో భాగంగా ఆలమూరు సెంటర్లో ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించామన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల రికార్డులను కలిగి ఉండాలని తెలియజేస్తూ జొన్నాడ సెంటర్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి హైవే రోడ్ లో మద్యం సేవించి ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ని అదుపులోకి తీసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు, ఓవర్ లోడు, ట్రాఫిక్ నిబంధనలు పాటించని పదిమంది వాహనదారులపై కేసులు నమోదు చేసి పదివేల రూపాయలు జరిమానా విధించినట్లు తెలియజేశారు.

# 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**నర్సీపట్నం, పెన్ పవర్ (డిశెంబర్ 02)** :నర్సీపట్నం మున్సిపాలిటీ పెద్దబొడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన సూర్యచంద్ర సొంత నిధులతో స్టడీ మెటీరియల్ ను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్బంగా సూర్యచంద్ర మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం జనసేన చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో చదువు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. విద్యార్థులు ఉత్తమమైన ఫలితాలు
సాధించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామన్నారు. విద్యార్థులకు మంచి లక్ష్యాలు పెట్టుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతీ విద్యార్థి మంచి స్థాయికి చేరుకోవాలనే దృష్టితో జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుండి సహాయం చేస్తుందని సూర్యచంద్ర స్పష్టం చేశారు. విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, అవసరమైన పాఠ్యపుస్తకాలు, మెటీరియల్ లభిస్తే వారు పెద్ద స్థాయిలో రాణిస్తారన్నారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్, పంచాద హరినాథ్, అలివేలు మంగ, వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ వాసు రాజు తదితరులు పాల్గొన్నారు.



